ఆల్ ది బెస్ట్...

పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు శుభాశిస్సులు ..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





www.ninadam.co.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 18 మార్చి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

## మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిని..

# అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**మల్కాజిగిరి, మార్చి 17(నినాదం న్యూస్):** మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మల్కాజిగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విజయానికి అందరూ సమిష్టిగా కృషిచేసి భారీ మెజార్టీతో మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, దయానంద, నవీన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో

# సాంకేతిక లోపం..

### గంటన్నర పాటు ఫ్లైట్‌లోనే

**హైదరాబాద్, మార్చి 17(నినాదం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది అత్యవసరంగా ల్యాండ్ చేశారు. రేవంత్ రెడ్డి విమానం టేకాప్ అయ్యాక ఎమర్జెన్సీ లాండింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఇదే విమానంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి శంషాబాద్ విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. మధ్యాహ్నం 2.30గంటకు హైదరాబాద్ నుంచి ముంబై వెళ్లాల్సిన విమానం ఆలస్యమైంది. ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే మళ్లీ శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండ్ చేశారు పైలట్. వెంటనే అక్కడికి చేరుకున్న టెక్నికల్ టీమ్ ఇంజిన్ ఐసీయులో సమస్య తలెత్తినట్లు గుర్తించారు. ఇంజన్ వేడెక్కడంతో ఈ సమస్య వచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో గంట నుంచి రేవంత్, భట్టి, టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి విమానంలోనే ఉండిపోయారు. రిపేర్ అనంతరం మళ్లీ టేకప్ అయిన విమానం ముంబైకి వెళ్ళిపోయింది. ముంబైలో జరిగే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ముగింపు సభలో పాల్గొనేందుకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు, భట్టి, పొన్నం, దీపాదాస్ మున్షి పలువురు ముఖ్యనేతలు ఇండిగో విమానంలో బయలుదేరారు. ఈ విమానంలో మొదటి రో లో %హా%2 సీటులో సీఎం రేవంత్ రెడ్డి






కూర్చున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి ముంబైకు మధ్యాహ్నం 2.30 గంటలకు టికెట్స్ బుక్ చేసుకున్నారు. తీరా వీరు వెళ్లాల్సిన ఇండిగో విమానంలో టెక్నికల్ సమస్య కారణంగా గంటన్నర ఆలస్యం అయ్యింది. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా విమానంలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. అనంతరం సాంకేతిక సమస్యలను పునరుద్దరించడంతో ముంబై బయల్దేరినట్లు తెలుస్తోంది.

## రోడ్డు పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గుత్తేదారుకు అధికారులకు సూచించారు. ఆదివారం గాజులరామారం డివిజన్ కమలమ్మ నగర్ లో చేపట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమలమ్మ నగర్ కాలనీవాసులు రమణ రెడ్డి, రామ్ ప్రసాద్, రాంబాబు, వాసుదేవరావు, మాణిక్యము పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్...

## పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు శుభాశిస్సులు ..

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 17(నినాదం న్యూస్):** పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మల్కాజిగిరి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నానని, మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మార్చ్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఇందిరానగర్ లో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన పవిత్ర రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రషీద్ బేగ్, చింటూ, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**అల్వాల్, మార్చి (నినాదం న్యూస్):** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోనివెంకటాపురం డివిజన్ లో ఉప్పలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలపై అమ్మ దయతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా యన్ శ్రీనివాసులు, శంకర్, రాజశేఖర్, రాజు, రామానుజులు, మారన్, అమూల్, రేవంత్ రెడ్డి, సాయిరాజ్ మరియు స్థానిక ముఖ్యులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- పలువురు నేతలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గం లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన పలువురు బి.ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నేతలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఎన్ ఎం సి 18వ డివిజన్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి , జిత్తు, సందీప్, ఫరోజ్ లు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్వర్యంలో, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్ హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్టైల్స్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటో గెలిపించే దిశలో ప్రతి ఒక్కరు సమన్వయంతో సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుందిగల్ లో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు శంబిపూర్ కృష్ణకు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తుర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు చిన్నంగి వెంకటేష్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఎక్స్ ఎంపిటిసి బండారి మహేష్, ఈ.శ్రీనివాస్, ఈదులకంటి యాదయ్య, దొంతి మహేష్, ఉప్పరి క్రిష్ణ, కొరివి నర్సింగ్ రావు, తలారి రాజు, పిట్ల వెంకటేష్, పిట్లా లక్ష్మన్, పిట్ల సత్యనారాయణ, యువ నాయకులు పిట్ల నరేష్, మోర హరీష్, శివ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్ మరియు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ గురుద్వార్‌లో పాల్కి సాహెబ్ ప్రారంభం



**అల్వాల్, మార్చి 18 (నినాదం న్యూస్):** అల్వాల్ గురుద్వారా లో పాల్కి సాహెబ్ ప్రారంభం. గురుద్వారా సంగట్ సాహిబ్ సభ అల్వాల్లో గురు బెజ్ సింగ్ సహాయ సహకారాలతో నిర్మించిన పాలికి సాహెబ్ ను నాందేడ్ సింగ్ సాహెబ్ బాయ్ గురుమిత్ సింగ్ ప్రారంభించారు. ఉదయమునే గురుద్వారాలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భజనలతో భక్తి పూర్వకంగా సిక్కు సోదరులు పాల్గొన్నారు. తదనంతరం (లంగర్) భోజన సదుపాయం కల్పించారు .ఈ కార్యక్రమంలో సిక్కు సోదరులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# చైర్మన్‌గా రాయల నాగేశ్వరరావు నియామకం.. ఘనంగా సంబరాలు



**పాలేరు మార్చి 17(నినాదం న్యూస్):** నేలకొం డపల్లి మండలంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొ రేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నేలకొండపల్లి పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్ నందు సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.. బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడారు...ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,యంపిటిసి రేపూరి వాసవి,దోసపాటి కల్పన,బి.బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, ఓబిసి సెల్ ఉపాధ్య క్షులు బోయిన వేణు, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న,దోసపాటి శేఖర్, సోమనబోయిన వెంకన్న,ఈవూరి శ్రీనివాసరెడ్డి, సీడ్దెల గురునాథం, నాగిరెడ్డి,వెన్నెపూసల సీతారాములు, కడియాల నరేష్,మైసా శంకర్, యడవల్లి హుస్సేన్,వడ్డే జగన్, సూరేపల్లి రవి,మక్తాల రామక్రిష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, గుండు జానయ్య,భూక్యా రవి, ధనకొండ రామక్రిష్ణ,మాగం సైదులు,కొమ్మినేని భాస్కర్,చిలకల భూషయ్య, గూడవల్లి రామబ్రహ్మం, చిలకల సీతారామమ్మ, ముక్కంటి, సుభాన్,కైలాసపు వెంకటేశ్వర్లు, షేక్. యాకుబ్, మధార్,గోళ్ళ శ్రీను,గండు సైదులు, ఇంటు ఉపేందర్,కనమర్లపూడి రాము,తీగ రమణ య్య, బ్రహ్మం, బెల్లం వాసు, ఏలూరి సురేష్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్,లంజంపల్లి వీరబాబు,గట్టిగుండ్ల విజయ్, పెద్దపాక ముత్తయ్య,గుండు మహేష్,గోలుసు పవన్, చిట్యాల రమేష్,కుమ్మరి వీరబాబు,కైలాసపు గోపి,సట్టు ఉపక్రాంత్, ఖమ్మం భారత్,కోడిరెక్కల శ్రీకాంత్, రాచకొండ అయ్యప్ప,కోప్పు సాయి షేక్.మహాబూబ్ పాషా,ఇర్ఫాన్,సైదు,అజ్జిత్, రియాన్, జాని,మార్తి ఉపేందర్, బచ్చలికూరి వంశీ,గడిపల్లి నవీన్,కాంచాని సాయి, బచ్చలికూరి నాగేశ్వరరావు, దుడ్డెల సంజయ్, కోండబాల రాం బాబు, చెరుకు రంగయ్య,లింగం శ్రీను,వల్లెపు వీరభద్రం,కైలాసపు యల్లయ్య,సోడెపోంగువెంకన్న, పిట్టల వెంకన్న,జాని,గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మార్తి సురేష్,తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర అధ్యక్షులుగా కృష్ణ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేష్ నాయక్



**మహేశ్వరం, మార్చి 17 (నినాదం న్యూస్):** జాతీయ బంజారా మిషన్ ( ఇండియా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్, జనరల్ సెక్రెటరీగా రాజయ్య, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్, ప్రసాద్ నాయక్‌లను ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల, జనరల్ సెక్రెటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్ లకు పూలు మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత వారికి నియామక పత్రాలను అందజేశారు. నూతన అధ్యక్షులు మాట్లాడు తూ... ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ లకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ భిచ్య బవోజి నాయక్, రవి నాయక్, తులసి రామ్ నాయక్, సేవాలాల్, వెంకట్ రాథోడ్, లక్ష్మీబాయి, దుర్గాబాయి, మంగ్లీబాయి, శ్రీదేవి, సుజాత, అలివేలు, సీమా రాథోడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతోటే లక్ష్యాలు సాధిస్తాం..



- **గద్దర్ ప్రజల మనిషి యాప్రాల్ గ్రామంతో విడదీయలేని బంధం**
- **గద్దర్ ఫౌండేషన్ ద్వారా సంఘ సేవ కార్యక్రమాలు నిర్వహిద్దాం**
- **జ్ఞానమాల కార్యక్రమాన్ని విస్తృతపరచాలి**
- **గద్దర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జీవి సూర్యకిరణ్**

**అల్వాల్, మార్చి17( నినాదం న్యూస్)** అల్వాల్ ప్రాంతంలో ప్రతి ఆదివారం జ్ఞానమాల నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. అంబేడ్కర్ మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఉందని డాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. . దేశంలోని అన్ని సమస్యలకుభారత రాజ్యాంగంలో పరిష్కార మార్గాలు ఉన్నాయని దాని అందిపుచ్చుకోవాల్సి బాధ్యత మనందరిపై ఉందని హక్కులు అధికారల పైన ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేయాలని ఆయన కోరారు. హక్కులు అధికారుల పైన ప్రతిఒక్కరిని చైతన్య పరచటమే జ్ఞానమాల ఉద్దేశమని సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు తెలిపారు. సంవత్సరం క్రితం ప్రారంభమైన జ్ఞానమాల నిర్వహణ హైదరాబాద్ నలుమూలల ప్రారంభమైందని మహనీయుల విగ్రహాలు ఉన్న ప్రతి చోట నానమాల కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ లో 41వ వారం ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్లో 41 వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సీఎల్ యాదగిరి , గంపల రాజయ్య, సీయల్ కృష్ణ , దప్పు ఆనంద్ , సురేష పాల్గొన్నారు. లోతుకుంటలో 54వ వారంఅల్వాల్ కంటోన్మెంట్ సరిహద్దులోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 54వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అనంతరాజు , పురం కన్నయ్య, ఆస శ్రీరాములు, ఆస శ్రవణ్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు.

## రాంనగర్ అంబేద్కర్ సంఘం

# అధ్యక్షునిగా బోనగిరి సుదర్శన్



**భీమదేవరపల్లి మార్చి 17 (నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి సిద్ధమై హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ అందులో భాగంగా భీమదేవరపల్లి మండల కన్వీనర్ బోల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ ఆది వారం రోజు రాంనగర్ మరియు ముత్తారం గ్రామాలలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీలు వేయడం జరిగింది. రాంనగర్ అధ్యక్షులు బొనగిరి సుదర్శన్, ఉపాధ్యక్షులు కనకం సంపత్, ప్రధాన కార్యదర్శి వెంగెల పోచయ్య ,గౌరవ సలహాదారుదు కనకం నరేశ్,నూనె రవి,డప్పు సృజన్, గాదె కృష్ణ,వెంకన్న, శంకర్,ప్రశాంత్. ముత్తారం అధ్యక్షులుగా రెనుకుంట్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మ్యాక స్వామి ఉపాధ్యక్షులు రేనుకుంట్ల విద్యాసాగర్,కోశాధికారి పారునాందుల మహేందర్, కార్యదర్శి కదారి ప్రభాస్,ప్రచార కార్యదర్శి తాదురి నిరంజన్, తాడురీ చిరంజీవి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం భారతదేశ ప్రజలే నా పిల్లలుగా భావించి భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొని యాడారు. ఈరోజు మనం సమాజంలో ఈ స్థితిలో ఉన్నామంటే అంబేద్కర్ పెట్టిన భిక్షే అని వివరించారు అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పురుషునికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, కన్వీనర్ బొల్లంపల్లి రాజు కో కన్వీనర్ కొమ్ముల రవీందర్,సుంచు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నీటి ఎద్దడి నివారణకు

# నూతన బోర్లు ఏర్పాటు





**మునగాల,మార్చి17 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని ఈదుల వాగు తండా, మొర్సకుంట తండా, కలకోవ గ్రామాలలో రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సమస్య, నీటి ఎద్దడి నివారణకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నిధులనుండి విడుదల చేసిన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో ఆదివారం నూతన బోర్లను వేయించారు. ఈదులవాగు తండా, మొర్సకుంట తండాలోగ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ నాగరాజు, మూడు లింగా,మూడు బాలాజీ, మూడు కిరణ్,మూడు అఖిల్ ఉపాధ్యక్షుడు బోడ హుస్సేన్, బోడసైదులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా, కలకోవలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పనస శంకర్లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలవ్య వధిలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు, తాగునీటి సమస్య తలత్తకుండా ముందుగానే నిధులు మంజూరు చేసి బోర్లను ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస సింహాద్రి,కుదుముల వీరయ్య, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, కుదుముల వెంకటేశ్వర్లు, పనస సైదులు, మునగలేటి వీరబాబు, పనస లక్ష్మీనారాయణ, పనస నాగరాజు, కోక్కు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా నన్ను గెలిపించండి

- ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ....
- కార్యకర్తలే నాయకులకు బలం
- బిఆర్ఎస్ మాజీ మంత్రి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడివి
- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 17 నినాదం న్యూస్:** సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని కెసిఆర్ ఇచ్చిన మరొక అవకాశాన్ని కార్యకర్తలు మనసుపెట్టి పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో మంథని నియోజకవర్గం పరిధిలోని రామగిరి, కమాన్పూర్ మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ , పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్.. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులను నిరాశ, నిస్పృహకు గురిచేసాయి.. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందే ప్రసక్తి లేదు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఇలాంటి ఎన్నో ఒడిదులుకలను ఎదుర్కొని తెలంగాణ తెచ్చిన పార్టీ...ఎన్నికల ఫలితాలు ప్రజలను నిర్వహించినవి మనం వాటిని స్వాగతించాలి..తెలంగాణలో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రపంచంలోనే ఇక్కడ లేవని, ఇక్కడ పెట్టిన పథకాలనే దేశంలో బిజెపి ప్రభుత్వం కాపీ కొడుతుందని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ మాట నమ్మొద్దు అని వంద రోజుల్లో అమలు చేస్తున్న హామీలు ఒక్కటి అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. నేను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే పని చేశా ప్రతి పేద వాడి సమస్యలు నాకు తెలుసు ఆదరించి ఇంకొక అవకాశం ఇవ్వాలని కోరారు..తెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారు అందరికీ తెలుసు.. సాగునీళ్లు ఉచిత కరెంటు ఆనాటి ముఖ్యమంత్రులు తలుచుకుంటే ఇవ్వలేరా కానీ ఎందుకు ఇవ్వలేదు..కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు సాధ్యమైంది ప్రజలు ఆలోచించాలని అన్నారు.గోదావరి నీళ్ల సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్ప.. వాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోయి ఎందుకు లేదు..

కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, నీళ్ళు రైతులకు ఇచ్చింది అందించింది నిజం కాదా అన్నారు. 30 సంవత్సరాల ఇలాంటి మచ్చలేని ప్రజానాయకంగా ప్రజల మధ్య ఉన్న నాయకున్ని...

సాధారణమైన మనిషిగా జీవితం ప్రారంభించి, ఈ స్థాయికి వచ్చాను.. నా కుటుంబమే సింగరేణి కుటుంబం..అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కావచ్చు.... కాని గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే... ఈ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ తామే అభ్యర్థి గా పనిచేయాలి..50 వేల కోట్లకు అధిపతులు, టూరిస్ట్ నాయకులు, ఎలాంటి వారు ఎన్నికలు రాగానే కనిపిస్తారు... ఎలాంటి వాళ్లు వచ్చాక హడావిడిగా చేరికలు ప్రారంభం అవుతాయి. వాళ్ళు గెలిస్తే హైదరాబాద్ లో ఉంటు వారి వ్యాపారాలు చూసుకుంటారు.. వాళ్లు అక్కడి నుంచి వచ్చారు. ఈ మట్టికి ఏమైన సంబంధం ఉందా. వలస పక్షుళ్ళ వస్తారు పోతారు..ప్రజా నాయకుడు కావాలా.... పైసల నాయకుడు కావాలా.. ప్రజలు ఆలోచించి ఓటు వేసేలా కార్యకర్తలు తెలియజేయాలని ఇంకే కార్యకర్తలకు తెలియజేశారు..



**జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ..**

కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదుల పైన పరిపాలనలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ ముఖ్య మంత్రి ప్రభుత్వం లోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడు కొన్ని చానాల్లను కొనుక్కొని, ఈ ఆరు అమలు గాని హామీలను ప్రచారం చేశారు..ఎన్నికల కోసమే బిసి కుల గణన అని తెర తీశాడు..ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయో ముఖ్యమంత్రి ప్రజలకు చెప్పాలి...కెసిఆర్ గారి పై కోపం తో లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టారు..ఢిల్లీ నుండి గల్లీ దాకా అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.... మంత్రులు ఇసుక లారీలు పుట్ట మధు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేశారు.. కానీ ఇప్పుడు బాజాప్తగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఇసుక లారీలు నడుస్తున్నాయి.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాధరవైన శారద కుమార్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేశి రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూజా సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్, నాయకులు కాపుర బోయిన భాస్కర్,బుద్దె ఉదయ్, కొండవేనా ప్రభాకర్ యాదవ్,గద్దల శంకర్,బుర్ర శంకర్, నాగేలి సాంబయ్య, రోడ్డ శ్రీనివాస్,మేడకొని రాజన్న, బడికెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




మల్కాజిగిరిలోని సాయిరాం సినిమా హాల్ లో డిస్ట్రిబ్యూటర్ సహాయం తో ఆదివారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో లో బిజెపి నాయకులు, స్థానిక ప్రజలు రజాకార్ సినిమా ను విక్షించారు.

**మల్కాజిగిరి, మార్చి17(నినాదం న్యూస్)**

## పేకాట రాయుల్ల అరెస్టు...

**కోదాడ,మార్చి 17(నినాదం న్యూస్):** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 9 మందిని ఆదివారం అనంతగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం... మండలం పరిధిలోని వాయిల సింగారం గ్రామ శివారులో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడి నిర్వహించట్టుగా తెలిపారు. ఈ దాడిలో 9 మంది అరెస్టు చేసే వారి వద్ద నుండి 3,030 రూపాయల నగదును, రెండు ఫోన్లను సీజ్ చేసినట్లుగా తెలిపారు.



## ఇసుక టిప్పర్ పట్టివేత...



**కోదాడ,మార్చి 17(నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ అనంతగిరి మండలం గొండ్రియల గ్రామ శివారులో పోలీసులు ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంచర్ల నుండి గొండ్రియల మీదుగా కోదాడ ఇసుక తరలించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో గొండ్రియల గ్రామ శివారులో టిప్పర్ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు ట్రిప్పర్ డ్రైవర్ ఇనుపనుర్తి రాజేష్, ఓనర్ ఉమ్మినేని గోపికృష్ణపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు

### వారాహి డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంభించిన

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్ ): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి డిజిటల్ ల్యాబ్ ను ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ల్యాబ్ నిర్వాహకులను ఉద్దేశించి ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ, ఉన్నత విద్యను అభ్యసించి కూడా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందుతూ మరో నలంగురికి ఉపాధి కల్పించాలనే ఆలోచన ఎంతో అభినందనీయమని, కరీంనగర్ వంటి నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే డిజిటల్ ఫొటో ల్యాబ్స్ ను నుస్తులాపూర్ లాంటి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం కూడా పట్టణాలకు దూరంగా ఉన్న ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలా నిరుద్యోగ యువతను ఆదరించి, ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా ల్యాబ్ నిర్వాహకులు బామండ్ల భరత్,బామండ్ల ప్రకాష్, గాజుల అనీల్,అజయ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్త రాజిరెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు తాజోద్దీన్, నాయకులు బుదారపు శ్రీనివాస్, కొండాల్ రావు, చిరంజీవి, మాచర్ల అంజయ్య, వరాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.